చూసేరు. ఎదుగుతున్న పిల్ల పక్షికి రెక్కలొచ్చి ఎగరడం ప్రాక్టీస్ చేస్తూ వుంటే తల్లి పక్షి చూసినప్పటి వినోదం కళ్లలోకి తెచ్చుకుని చూసి వుంటారు.

"గాంధేయవాదానికి కాని రోజులంటూ వుండవు చిన్నా."

** ** **

"నాన్నగారితో వాదన పెట్టుకొని గెలవలేరు చినబాబూ" అని నవ్వాయి నొక్కులు నొక్కుతూ చెప్పి వెండిగ్లాసులో తెచ్చిన కాఫీ చేతికందించింది మీనాక్షి.


"నిన్నెవరూ చెప్పమన్లేదు" అంటూ ఆ చేతి వేళ్ళు తగలకుండా జాగర్త పడుతూ అందుకున్నాను.

"ఆయన చెప్పమన్నారని మీరు మొదలెట్టారా; మీరు చెప్పమన్నారని నేను చెప్పేనా? మంచి అని పించింది మరో మనిషికి చెబుదామని ఎవరికైనా అనిపిస్తుంది" అని రెండు ప్లేట్లు మూడు గ్లాసులూ నవ్వు వుంచిన మట్టుగిన్నె చెయ్యా- అన్నీ పట్టుకుని వెళిపోయింది మీనాక్షి.

"వెంకట్రావూ!" అని వీథిలోంచి కేక.

"అదుగో వొచ్చేడు బుచ్చిబాబు! వాడి కాఫీ కిటికీలో వుంది పట్టుకెళ్లండి. నాకు పనుంది" అంది

# భమిడిపాటి రామగోపాలం




మీనాక్షి. సింకు దగ్గిర పీట మీద కూర్చున్న మనిషి కదలకుండా, తల మాత్రం ఇటు తిప్పి.

నవ్వవలసిన సమయం కానప్పుడు కూడా నవ్వు తుందని నాకు మీనక్షి అంటే కోపం. నిమురుగా రెండో గ్లాసు రెండో చేత్తో పుచ్చుకుని "వస్తున్నా" అని కేక పెట్టి వీథి వసారా నేను బయలుదేరాను.

అసలు వీడి వల్ల వొచ్చింది ఈ రంధి అంతాను.

** ** **

మానూరు మంచి కోనూరుకి రెండు మైళ్లు.

ఆరోక్లాసు చదివినవాళ్లు నడిచేవెళ్లేను.

నేను ఏడులోకి వచ్చేసరికి నారాయణ ఐదు పాసయ్యేడు.

"వాణ్ణి కోనూరు పంపిదు" అన్నారు నాన్నగారు.

"ఆడు కోనూరు సదువుకి పోతే గేదెల్నెవడు కుదుగుతాడు బాబయ్యా? ఇప్పుడిప్పుడే ఒంటికి జవ పట్టా వుంది. పని నేర్పిత్తే నాకు సాయంగా వుంటాడు" అన్నాడు వెంకడు.

"పని నీకు అలవి కాకపోతే మరొకణ్ణి పెడతాను. వాణ్ణి చదవనీ. చిన్నవే హెడ్మేస్టరు నాతో చెప్పేడు నారాయణకి చదువొస్తుందండీ వాణ్ణి చదవనిస్తే బావుండునూ అని".

నాన్నగారు సైకిలు నా కోసమే కొన్నారు. కాని రోజూ రెండు పూటలా పొద్దూ రాత్రీ నారాయణే తొక్కేడు. మొదట్లో ముందుని రాడ్డు మీద కూచునే వాడిని. ఓ రోజు తొడలు తిమ్మిరెక్కి అరగంట సేపు బాధపడితే కమసాలి ఎల్లయ్య ఆ సైకిలుకి వెనక చక్రం మీద ఒక ఇనప స్టాండు అమిర్చి, దానిమీద ఒక చెక్క పీట దిగ్గొట్టి, అందిమీద నేను హాయిగా కూచుంటే

